క్లుప్తంగా

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం



ఊర్కొండ: నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మాదారంలో మల్లప్ప, ఎల్లమ్మ గ్రామ దేవతల పండుగకు ఆయన హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండలంలోని ఇప్పపహాడ్ గ్రామంలో ఇటీవలే ప్రమాదంలో మరణించిన దుబ్బ బుచ్చయ్య, తలసాని బాల్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి, ఆంజనేయస్వామి దేవాలయ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, నాయకులు రమేష్ నాయక్, అబ్దుల్ సమ్మి, తిరుపతి రెడ్డి, జగన్ గౌడ్, అయూబ్ పాషా, మనోహర్ రెడ్డి, వహిదొద్దీన్, రాజేందర్, యువజన అధ్యక్షుడు ఆది, నాయకులు మధు, మాసుమ్, శ్రీశైలం, కొండల్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న శిక్షణ

తాడూరు: మండలంలోని చెర్లఇటిక్యాలలో మూడు రోజుల శిక్షణలో భాగంగా సోమవారం మహిళా సంఘాల సభ్యులకు గ్రామ సంఘాల బుక్‌ల నిర్వాహణ, ఆయా బ్యాంకుల నుంచి రుణాలు పొందడం, చెల్లించడంపై సీఆర్పీలు అవగాహన కల్పించారు. సీఆర్పీలు భారతి, రజియాబేగం, అమీద బేగం, ఏపీఎం బాల్‌చందర్, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

సర్దార్ పాపన్న విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

వెల్దండ: మండలంలోని అజిలాపూర్‌లో గౌడ సంఘం ఆధ్వర్యంలో సోమవారం సర్దార్ పాపన్న విగ్రహ ఏర్పాటు కోసం ఆ సంఘం నాయకులు భూమి పూజ చేశారు. దాతలు ముందుకు వచ్చి విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. మల్లయ్యగౌడు, లక్ష్మయ్య గౌడు, సత్తయ్యగౌడు, శేఖర్‌గౌడు, మల్లేష్ గౌడు, ఆంజనేయులు, యాదగిరి, చంద్రశేఖర్, మల్లేష్‌గౌడు, రమేష్‌గౌడు ఉన్నారు.

బ్రహ్మోత్సవాలకు మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వానం



వెల్దండ: మండలంలోని గుండాలలో అంబా రామలింగేశ్వరస్వామి శివరాత్రి బ్రహ్మోత్సవ వేడుకలకు హాజరుకావాలని సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు, మాజీ ఎమ్మెల్యే వంశీ చంద్‌రెడ్డిని సోమవారం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ సందీప్ రెడ్డి, సభ్యులు అంజయ్య, అర్చకులు నరహరి శర్మ, సంతోష్‌శర్మ, కాంగ్రెస్ నాయకులు మోతీలాల్‌నాయక్, పర్వత్‌రెడ్డి, పుల్లయ్య తదితరులు ఉన్నారు.

ఢిల్లీ సదస్సుకు ఎంపికైన శివ



కల్వకుర్తిరూరల్: పట్టణానికి చెందిన స్వామి వివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివకుమార్ ఢిల్లీలో నిర్వహించే లీడర్‌షిప్ కాంక్లేవ్ సదస్సుకు ఎంపికయ్యారు. స్కూల్ ఆఫ్ అల్టిమేట్ లీడర్‌షిప్ ఆధ్వర్యంలో ఈ నెల 21, 22 తేదీలలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రధాని నరేంద్రమోదీతోపాటు వక్తలు హాజరుకానున్నారు. దేశంలోని వివిధ రంగాలకు చెందిన యువతను ఎంపిక చేసి వక్తలతో చర్చించే అవకాశం లభించడంపై ఆనందంగా ఉందని శివ పేర్కొన్నారు.

యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం



అచ్చంపేట రూరల్: నల్లమల ప్రాంతంలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని సీబీఎం ట్రస్టు చైర్‌పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ అన్నారు. సోమవారం పట్టణంలోని మారుతినగర్‌లో రక్షిత మహిళా సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఆమె హాజరై మహిళలకు కుట్టుమిషన్లు, శిక్షణ సర్టిఫికెట్లను అందజేశారు. డాక్టర్ అనురాధ సొసైటీ సభ్యులకు రూ. 50వేలు అందజేశారు. కార్యక్రమంలో రక్షిత మహిళా సొసైటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

ముమ్మరంగా సామాజిక తనిఖీ



తిమ్మాజిపేటలో సామాజిక తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు

తిమ్మాజిపేట: మండల కేంద్రంలో సామాజిక తనిఖీ సోమవారం రాత్రి వరకు కొనసాగింది. కొన్ని రోజులుగా మండలంలోని ఆయా గ్రామాలలో చేపట్టిన ఉపాధిహామీ పనులపై క్షేత్రస్థాయిలో సామాజిక కార్యకర్తలు సామాజిక తనిఖీ చేశారు. మండల స్థాయిలో సామాజిక తనిఖీ నిర్వహించగా రాష్ట్ర, జిల్లా అధికారులు పర్యవేక్షించారు. కొన్ని గ్రామాలలో డబుల్ జాబ్‌కార్డుల పంపిణీ, 100 రోజులు పని పూర్తి చేసుకున్న కూలీలు పని కోసం మళ్లీ మరొకరి పేర్ల మీద పనులకు వెళ్లినట్లు అధికారులు గుర్తించారు. మరోసారి ఎలాంటి పొరపాట్లు జరగకుండా టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు జాగ్రత్త పడాలని అధికారులు సూచించారు. ఉపాధిహామీ పనులలో రూ.25 వేలు రికవరీ చేయాలని, రూ.12వేలు ఫైన్ కట్టాలని తనిఖీ అధికారులు ఆదేశించినట్లు సమాచారం. కార్యక్రమంలో రాష్ట్ర క్వాలిటీ కంట్రోల్ ప్రత్యేకాధికారి అరవింద్ రెడ్డి, అడిషనల్ డీఆర్‌డీఓ రాజేశ్వరి, రాష్ట్ర రీసోర్స్ పర్సన్ ముత్తయ్య, ఎంపీడీఓ లక్ష్మీదేవి, డీఆర్పీలు, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అవకాశాలను అందిపుచ్చుకోవాలి



మాట్లాడుతున్న టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

కల్వకుర్తి టౌన్: మహిళలు అన్ని రంగాలలో రాణించి వారికి వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకోవాలని టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో ఉన్న ఐక్యతా ఫౌండేషన్ కార్యాలయ ఆవరణలో ఫాక్స్‌కాన్ ఎలక్ట్రానిక్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళల జాబ్‌మేళా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాలలో జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేవిధంగా కృషి చేస్తానన్నారు. మహిళల జాబ్‌మేళాకు 105 మంది అభ్యర్థులు రాగా వారిలో సగానికి పైగా సెలక్షన్లు పూర్తయ్యాయని, మిగిలిన వారికి మంగళవారం ఇంటర్వ్యూలు పూర్తిచేసి నియామకపత్రాలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు, కంపెనీ ప్రతినిధులు, నిరుద్యోగ మహిళలు హాజరయ్యారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



పాఠశాల ఉపాధ్యాయులతో విద్యార్థినులు

లింగాల: మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. హెచ్‌ఎంగా ఎం.తేజస్విని, డిప్యూటీ వార్డెన్‌గా ఎం.మౌనిక, డీటీడీఓగా కె.రేవతి, ఏటీడీఓగా యు.అనూష, పీఓగా జి.పూజతో పాటు మరి కొందరు విద్యార్థినులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మంగమ్మ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రింటర్ వితరణ



ఉప్పునుంతల: మండలంలోని గువ్వలోనిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు సోమవారం పెనిమిళ్ల గ్రామానికి చెందిన మార్పాకుల రవీందర్‌గౌడ్ రూ. 27 వేలు విలువ చేసే ప్రింటర్‌ను ఉచితంగా అందజేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తనవంతు సహకారంగా ప్రింటర్‌ను అందజేసినట్లు దాత రవీందర్‌గౌడ్ తెలిపారు. హెచ్‌ఎం చందునాయక్, చైతన్య, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఆలేరు విద్యార్థి ఎంపిక



తెలకపల్లి: మండలంలోని ఆలేరు ఉన్నత పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు నరహరి, ఫిజికల్ డైరెక్టర్ బాలయ్య సోమవారం విలేకరులకు తెలిపారు. ఈ నెల 3న జిల్లా స్థాయి కల్వకుర్తి బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీలో 9వ తరగతి చెందిన దండు రామ్‌చరణ్ అండర్ 16 బాలుర విభాగంలో 400 మీటర్ల పరుగు పందెంలో ప్రతిభ కనబర్చాడు. ఈ నెల 18న హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో సింథటిక్ మైదానంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు వారు తెలిపారు. విద్యార్థి రామ్‌చరణ్‌ను ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

జర్నలిస్టులపై అక్రమ కేసులు సరికాదు



నాగర్‌కర్నూల్‌రూరల్: జర్నలిస్టులపై అక్రమ కేసులు ఎత్తేయాలని సోమవారం బీఎస్పీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని బీసీ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులు అస్వస్థతకు సంబంధించిన విషయంలో కొందరు జర్నలిస్టులు అసత్య వార్తలు రాశారని కేసులు పెట్టడం సరికాదన్నారు. ఫుడ్‌పాయిజన్ కాకపోతే సంబంధిత పాఠశాల ప్రిన్సిపాల్ లేదా డాక్టర్లు సమాచారం చెప్పాలని కోరారు. కార్యక్రమంలో నాగేష్, మోహన్‌రెడ్డి, రాముడు, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

లాఫ్టర్ అసోసియేషన్ ఏర్పాటు



అచ్చంపేట రూరల్: పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో డాక్టర్ సీపీ చైతన్య ఆధ్వర్యంలో సోమవారం లాఫ్టర్ అసోసియేషన్‌ను ఏర్పాటు చేశారు. అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడిగా డాక్టర్ సీపీ చైతన్య, సభ్యులుగా వేణు, రమేష్, బగీర్‌నాథ్, బషీర్, బిచ్యానాయక్, గోపాల్, సాయి, చంద్రశేఖర్, నాగేశ్వరరావు, జ్ఞానేశ్వర్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వాకర్స్ పాల్గొన్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



తిమ్మాజిపేట ఏకశిల వినాయకుడి విగ్రహం సమీపంలో మొక్క నాటిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



చారకొండ మండలం జూపల్లిలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

సాక్షి, నెట్‌వర్క్: నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా సోమవారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. వెల్దండలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి కేక్ కట్ చేశారు. కస్తూర్బాగాంధీలో మొక్కలు నాటారు. చారకొండ మండలం జూపల్లిలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం హాజరయ్యారు. తిమ్మాజిపేట, పెద్దకొత్తపల్లిలో బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు. తిమ్మాజిపేట, పెంట్లవెల్లి ప్రభుత్వ ఆస్పత్రులలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. కల్వకుర్తిలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్‌ను కట్ చేసి, మొక్కలు నాటారు. తిమ్మాజిపేటలోని ఆవంచ ఏకశిల వినాయకుడి విగ్రహం సమీపంలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మొక్కలు నాటారు. ఊర్కొండపేట పబ్బతి ఆంజనేయ స్వామి ఆలయంలో నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. లింగాలలో పాఠశాల విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. అదేవిధంగా నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, బిజినేపల్లి, పెద్దకొత్తపల్లి, అచ్చంపేటలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు పుట్ట రాంరెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, మాజీ రజితభాస్కర్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కళాశాలలో మౌలిక వసతులు కల్పిస్తాం



కందనూలు: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మౌలిక వసతులు కల్పిస్తామని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలకు సంబంధించిన 2025–26 అడ్మిషన్ల కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అంజయ్య, ఏవో మహమ్మద్ ఇర్ఫాన్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టర్‌కు సన్మానం



వెల్దండ: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ బదావత్ సంతోష్‌ను సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ(దిశ) సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్దిదారులకు అందించేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక, కొత్త రేషన్‌కార్డులు, ఆత్మీయ భరోసా అమలు తీరును కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి తక్కళ్లపల్లి శేఖర్, నాయకులు శ్రీనివాస్‌యాదవ్, గోపాల్ నాయక్ తదితరులు ఉన్నారు.

ఆధ్యాత్మికతతో ప్రశాంతత



కల్వకుర్తిరూరల్: ఆధ్యాత్మికతతో ప్రశాంతత కలుగుతుందని బీజేపీ రాష్ట్ర నాయకుడు ఆచారి అన్నారు. సోమవారం మండలంలోని మార్చాలలో ఆంజనేయస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవంలో ఆయన పాల్గొని పూజలు చేశారు. ఆయన వెంట ముచ్చర్లపల్లి జనార్దన్ రెడ్డి, దుర్గప్రసాద్, కృష్ణగౌడ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ. 25వేల విరాళం



అచ్చంపేట రూరల్: శ్రీశైల ఉత్తర ముఖద్వారమైన ఉమామహేశ్వర క్షేత్రంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానానికి దాతలు సహకరిస్తున్నారని ఆలయ కమిటీ చైర్మన్ బీరం మాధవరెడ్డి అన్నారు. సోమవారం ఆలయంలో భక్తులు పూజలు చేశారు. నాగర్‌కర్నూల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కొత్త శ్రీనివాసులు నిత్యాన్నదానానికి రూ. 25వేలు విరాళం అందించారు. దాతను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఈఓ శ్రీనివాసరావు, పవన్, సిబ్బంది పాల్గొన్నారు.

'రైతు నేస్తం'లో పాల్గొనండి

వీపనగండ్ల: రైతుల ప్రయోజనం కోసం రాష్ట్ర ప్రభుత్వం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించే ఈ కార్యక్రమంలో రైతులకు ఉపయోగపడే యాంత్రీకరణ అనే అంశంపై అవగాహన కల్పిస్తారని, ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు పాల్గొనాలని ఆయన కోరారు.

ఆలయాల అభివృద్ధికి కృషి



ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ, భక్తులు

అచ్చంపేట రూరల్: నల్లమల ప్రాంతంలోని ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. సోమవారం పట్టణంలోని భ్రమరాంబదేవి ఆలయ ఐదవ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉట్ల కోనేరు నుంచి కలశాలతో ఊరేగింపుగా బొడ్రాయి చుట్టూ తిరిగి ఆలయంలో అమ్మవారికి అభిషేకాలు చేశారు. హోమం, భ్రమరాంబ మల్లికార్జున స్వామి, సీతారామచంద్ర స్వామి కల్యాణ మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతితో అధిక దిగుబడి



కొల్లాపూర్: పంటల సాగులో యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని ఏఓ చిన్నహుస్సేన్ యాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని ఎల్లూరులో వరి పంటలను ఆయన పరిశీలించారు. పంటల సాగు విధానాల గూర్చి రైతులతో మాట్లాడారు. తెగుళ్ల నివారణకు వాడాల్సిన మందులను వివరించారు. ఏఈఓ మౌనిక, రైతులు బాలవర్ధన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, గాల్‌రెడ్డి, నక్కశ్రీనివాసులు, బాలయ్య, ఈశ్వరయ్య తదితరులు ఉన్నారు.

ప్రజావాణికి అధికారులు గైర్హాజరు



బల్మూర్: ప్రజా సమస్యల పరిష్కారం కోసం సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి అధికారులు గైర్హాజరయ్యారు. 12:00 గంటల సమయంలో తహసీల్దార్ మాత్రం కార్యాలయంలో పనిలో నిమగ్నమయ్యారు. అధికారుల గైర్హజరుపై తహసీల్దార్‌ను వివరణ కోరగా ఇప్పుడే వచ్చి వెళ్లారని పొంతన లేని సమాధానం చెప్పారు. గత వారం ప్రజావాణికి కూడా అధికారులు హాజరు కాకపోయిన వారిపై చర్యలు తీసుకోలేదని విమర్శలు వినిపించాయి.

ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



లింగాల: మండలంలోని చెన్నంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. విద్యార్థులకు పదాల అంత్యాక్షరి, పాటలు, కథలు చెప్పడం, అందమైన దస్తూరి, పొడుపు కథలు, సామెతలు, పద్య పఠనం పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సతీష్‌కుమార్, ఉపాధ్యాయులు ఖదీర్‌పాషా, పోల సాయిజ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా శివస్వాముల ఇరుముడి



కందనూలు: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ శివాలయంలో సోమవారం పలుస విజయకుమార్ గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీశైలం క్షేత్రానికి బయలుదేరారు. ఈ సందర్భంగా శివనామస్మరణ మార్మోగింది. కార్యక్రమంలో కొండకింది మాధవరెడ్డి గురుస్వామి, బొజ్జన్న గురుస్వామి, మూర్తి, సతీష్, గౌరీశంకర్, రాణ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



కొల్లాపూర్: మండలంలోని ముక్కిడిగుండం, గేమ్యానాయక్ తండాల్లో సోమవారం అటవీ అధికారులు స్థానిక రైతులకు అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. వేసవిలో అగ్నిప్రమాదాలు చోటుచేసుకోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అటవీ ప్రాంతాల్లో అగ్నిప్రమాదాలు సంభవిస్తే నష్ట నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్లు శివకుమార్, జయరాజ్, బీట్ ఆఫీసర్లు కిరణ్‌కుమార్, వాల్యానాయక్ తోపాటు సిబ్బంది ఉన్నారు.

బస్ సౌకర్యం కల్పించాలని వినతి



కందనూలు: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని నెల్లికొండ గేట్ దగ్గర ఉన్న సైన్స్ డిగ్రీ కళాశాల, శ్రీపురం రోడ్డులో ఉన్న ఆర్ట్స్ డిగ్రీ కళాశాలలకు ఉదయం, సాయంత్రం సమయంలో బస్సు సౌకర్యం కల్పించాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సంఘనమోని బంగారు బాబు సోమవారం నాగర్‌కర్నూల్ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఉదయం, సాయంత్రం బస్సులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. కళాశాల సమయానికి అన్ని కళాశాల గేట్ల దగ్గర బస్సులు ఆపాలని డీఎంకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు ప్రసాద్, మల్లేష్‌యాదవ్, రమేష్, శివ, భరత్, చాపల నరేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్‌హెచ్‌పీలకు కనీస వేతనం ఇవ్వాలి



నాగర్‌కర్నూల్‌రూరల్: నేషనల్ హెల్త్ మిషన్ స్కీమ్ ఎంఎల్‌హెచ్‌పీలకు బేసిక్ వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రతను కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంఎల్‌హెచ్‌పీ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కనీస వేతన చట్టం అమలు చేసి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సాయికుమార్, భారతి, వరలక్ష్మి, రాజు నాయక్, శృతి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బీరప్ప వేడుకలు

కోడేరు: మండలంలోని తీగలపల్లిలో బీరప్ప వేడుకలను సోమవారం గ్రామస్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ, మల్లయ్య దేవుళ్లకు ప్రత్యేక పూజలు చేశారు. వేడుకలు తిలకించేందుకు పెద్దకొత్తపల్లి మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్, బావాయిపల్లి మాజీ సర్పంచ్ ఎన్వీ పౌండేషన్ చైర్మన్ నక్క వేణుగోపాల్‌గౌడ్ వేడుకల్లో పాల్గొన్నారు. మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్ అన్నదాన కార్యక్రమానికి రూ. 25వేలు అందజేశారు. కార్యక్రమంలో రవికుమార్, సురేష్, నాగరాజు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

పూర్తి విచారణ చేయాలి

కొల్లాపూర్: విద్యార్థి గనమోని కౌశిక్ మృతిపై పారదర్శకంగా విచారణ చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూర్గం శివవర్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారాసింగ్ డిమాండ్ చేశారు. సోమవారం విద్యార్థి తల్లిదండ్రులతో కలిసి కొల్లాపూర్ ఎస్ఐ హృషికేష్‌ను కలిసి కౌశిక్ మృతిపై అనుమానాలు ఉన్నాయని వివరించారు. బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. నాయకులు సలీం, శివకుమార్, రాజు, వెంకటస్వామి, సాయికిషోర్, బాలరాజు తదితరులు ఉన్నారు.



ముగిసిన జాబ్‌మేళా

కొల్లాపూర్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించారు. సోమవారం కళాశాల ప్రాంగణంలో ఫాక్స్‌కాన్ కంపెనీకి చెందిన ప్రతినిధులు నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. 90 మంది ఉద్యోగాల కోసం జాబ్‌మేళాలో దరఖాస్తులు చేసుకున్నారు. 45 మందిని వివిధ రకాల ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు ఫాక్స్‌కాన్ కంపెనీ ఎస్‌కేఎస్ఎస్ జనరల్ మేనేజర్ కె.ఎన్.డి.మూర్తి తెలిపారు. ప్రిన్సిపాల్ ఉదయ్‌కుమార్, కంపెనీ జిల్లా కోఆర్డినేటర్ ఎం.సుబ్రహ్మణ్యం, కళాశాల వైస్ ప్రిన్సిపల్ రమేష్‌కుమార్, అధ్యాపకులు కురుమయ్య, సోఫీ, మహదేవుడు, బాలరాజు, విష్ణు, బాలు, అనిత, మౌనిక తదితరులు ఉన్నారు.

